**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.25-07-2018.**

# <u>వరకట్నం వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో 2007వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.156/2007 సెక్షన్ 304-బి ఐ.పి.సి** కేసులో నిందితుడైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన బేతా వెంకట కిరణ్(36)కు ఈ రోజు అనగా ది.25.07.2018న 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు 7 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, ఇబ్రహీంపట్నం కొండపల్లికి చెందిన బేతా వెంకట కిరణ్‌కు తన మేనమామ కూతురు అయిన శ్రవంతిని ది.12.04.2006న ప్రేమించి వివాహం చేసుకోవడం జరిగింది. శ్రవంతి తల్లిదండ్రుల స్వగ్రామం వరంగల్ జిల్లా హనుమకొండ గ్రామంలో ఉంటుండగా వీరి ప్రేమ వివాహం తెలిసి హనుమకొండలో వారి బంధువులను పిలిచి రిసెప్షన్ పెట్టారు, వీరిద్దరు కొండపల్లిలో వేరు కాపురం పెట్టి జీవించుచుండగా, శ్రవంతి భర్త అయిన బేతా వెంకట కిరణ్ తనను ప్రేమించి వివాహం చేసుకోవటం వలన తనకు రావలసిన కట్నం పోయినది అని వేదిస్తుండగా, సంక్రాంతి పండుగ సందర్భంగా క్రొత్త అల్లుడిని మరియు తన కూతురిని ఇంటికి తీసుకొని వెళ్ళగా అక్కడకూడా కట్నం విషయమై శ్రవంతితో గొడవ పడి ఆమెను తీసుకుని కొండపల్లి రావడం జరిగింది. ది.18.04.2007వ తేది వెంకట కిరణ్ పెట్టే భాదలు తట్టుకోలేక శ్రవంతి తను ఉంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకోగా అది చూచిన వారి భందువులు శ్రవంతిని గ్లోబల్ హాస్పటల్‌లో జాయిన్ చేసి ఆ విషయాన్ని తన తండ్రికి ఫోన్ ద్వారా తెలియ పరచండం జరిగింది. ఈక్రమంలో తన తండ్రి విజయవాడ గ్లోబల్ హాస్పటల్‌కు వచ్చి చూడగా తన కూతురు ఐ.సిలో ఉన్నట్లు, డాక్టరు చికత్స చేయు చుండగా ది.20.04.2007వ తేది శ్రవంతి మృతి చెందడం జరిగింది. ఆమె ఉరి వేసుకోవడానికి గల కారణం తన భర్త అయిన వెంకట కిరణ్ కట్నం విషయమై తన కూతురిని శారిరకంగాను, మనశికంగా వేదించడం వలన అది తట్టుకోలేక ఉరివేసుకున్నదని తన తండ్రి రావిరాల రామ మోహన్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్.ఐ శ్రీ హ్యాపీ కృపానందం గారు కేసు నమోదు చేయగా వెస్ట్ జోన్ ఏ.సి.పి శ్రీ ఎల్.విజయకుమార్ గారు దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఇబ్రహీంపట్నం, కొండపల్లికి చెందిన బేతా వెంకట కిరణ్(36)పై కేసు నిరూపించ బడటంతో, 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి బబిత గారు, ఈ రోజు అనగా ది.25.07.2018న నిందితునకు 7 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 18 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---